సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన..వీసీ

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వర్సిటీ విద్యావ్యవస్థ బలోపేతం గురించి చర్చించినట్లు తెలిపారు. – తెలుగు యూనివర్సిటీ

మెహిదీపట్నంలో నేటి నుంచి అయ్యప్పస్వాములకు అన్నదానం

మెహిదీపట్నం, నవంబర్ 2 : దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాముల కోసం మెహిదీపట్నం డివిజన్ ఇన్‌కంటాక్స్ కాలనీలో నిరాజరాజేశ్వరి దేవాలయం కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు మెహిదీపట్నం అయ్యప్ప భక్త సమాజం అధ్యక్షుడు అల్లాడ అప్పారావు గురుస్వామి, నిర్వాహకులు ఉయ్యూరు శ్రీకాంత్ తెలిపారు. నవంబర్ 3 వ తేదీ నుంచి ప్రారంభం అయ్యే ఈ అన్నదాన కార్యక్రమం జనవరి1వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, లంగర్‌హౌస్ , గోల్కొండ, కార్వాన్, తాళ్లగడ్డ, గుడిమల్కాపూర్, విజయ్‌నగర్ కాలనీ పరిసర ప్రాంతాల అయ్యప్ప మాలాధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 .30 నుంచి 3 గంటల వరకు అన్నదానం ఉంటుందని తెలిపారు.

జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నేడు జిల్లాస్థాయి నెట్‌బాల్ జట్టు ఎంపిక

అంబర్‌పేట, నవంబర్ 2 : హైదరాబాద్ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ ఆదివారం జిల్లాస్థాయి నెట్‌బాల్ అసోసియేషన్ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి విఘ్నేశ్ తెలిపారు. కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటలకు ఈ ఎంపిక ఉంటుందని ఇందులో ఎంపికైన వారు నవంబర్ 7వ తేదీన నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. వివరాలకు 9392009051లో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

మెహిదీపట్నం, నవంబర్ 2 : విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం కోసం ఆదివారం మెహిదీపట్నం విద్యుత్ సబ్‌డివిజన్‌లో వినియోగదారుల సదస్సును నిర్వహిస్తున్నామని మెహిదీపట్నం ఏడీ భిక్కునాయక్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ సదస్సు ఉంటుందని చెప్పారు. పోచమ్మ బస్తీలో ఉన్న సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించే ఈ సదస్సులో పాల్గొని తమ సమస్యలను తెలపాలని ఏడీ కోరారు.

ఉత్సాహంగా సదర్..

అబిడ్స్, నవంబర్ 2 : దీపావళి పండుగను పురస్కరించుకుని మంగళ్ హాట్ డివిజన్ పరిధిలోని గుఫానగర్ ఆర్య సమాజ వద్ద సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు గునెవోని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేశ్‌గౌడ్, మనోహర్ గైక్వాడ్, మల్లేశ్, రాజు, కె. బాలరాజ్, సిద్ధు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : దీపావళి పండుగను పురస్కరించుకొని యాదవులు నిర్వహించే సదర్ ఉత్సవాలను శనివారం బాబు, వినయ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రెండు దున్న పోతులను ప్రదర్శించారు.

కార్వాన్ : సదర్ ఉత్సవాలను కార్వాన్ యాదవ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో యాదవులు తమ దున్నలను అందంగా అలంకరించుకొని బ్యాండు, బాజాలతో ఆడుతూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్‌యాదవ్ కార్వాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక నుంచి దున్నలను తీసుకువచ్చిన యాదవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం ప్రాంతాలలో జరిగిన సదర్ ఉత్సవాలలో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పాల్గొని నిర్వాహకుల్లో ఉత్సాహాన్ని నింపారు. సదర్ వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం నాయకుడు షేక్ ఖాసీం పాల్గొన్నారు.

ప్రత్యేకంగా అలంకరించిన దున్న పోతులతో.. బాబు, వినయ్

సదర్ ఉత్సవాల్లో నిర్వాహకులతో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

కార్వాన్‌లో దున్నపై నిలబడి ఆడుతున్న యువకుడు

సదర్ వేడుకల్లో పాల్గొన్న కురుమ సంఘం అధ్యక్షుడు గునెవోని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

కార్వాన్ యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవంలో వేదికపై శ్రీ క్రిష్ణుడి పూజల్లో పాల్గొన్న ప్రతినిధులు

కార్వాన్‌లో నిర్వహించిన సదర్‌లో దున్నలతో యాదవ ప్రతినిధులు

ఏఎంఎస్ విధానాన్ని నిలిపి వేయాలని మంత్రికి వినతి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న టీపీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్

అబిడ్స్, నవంబర్ 2 : జలమండలిలో ప్రవేశ పెట్టిన ఏఎంఎస్ టెండర్‌ను నిలిపి వేసి పాత విధానాన్ని అమలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను టీపీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఎంఎస్ విధానంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయమై జలమండలి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. మంత్రి చొరవ తీసుకుని జలమండలిలో తిరిగి పాత పద్ధతిని ప్రవేశ పెట్టేలా అధికారులను ఆదేశించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సీపీని కలిసిన మైత్రి, పీస్ కమిటీ సభ్యులు

నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌ను శనివారం గోల్కొండ మైత్రి, పీస్ కమిటీ సభ్యులు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మైత్రి, పీస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జైనుల్లాబెదిన్ ఆబేద్, సభ్యులు వినాయక దయానంద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, నవంబర్2

ఉచిత వైద్య శిబిరం

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ మహాదేవపట్నం నగర్ ఆధ్వర్యంలో సేవాభారతి సహకారంతో మాతా అమృతానందమయి కాలనీ, సేవా బస్తీలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. డాక్టర్ కె. భవాని, నర్సులు జి. సరిత, ఎ. రాణి పాల్గొని 70 మందికి వైద్య చికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకిశోర్, బాలాజీ, సురేశ్, అశోక్, వెంకటేశ్, జి. రాముడు, సీఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

– అబిడ్స్, నవంబర్ 2

డబుల్ ఇండ్లలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలి

చార్మినార్, నవంబర్ 2: గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరులో స్థానికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని భాగ్యనగర వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు కె. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని మంకాల్-1,2 ఫేజ్‌లలో నిర్మించిన ఇండ్లను గత ప్రభుత్వం లాటరీ పద్ధతిలో అర్హులను గుర్తించి ఇండ్లను కేటాయించినట్లు తెలిపారు. స్థానికులకు సైతం జీవో10 ప్రకారం ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సరస్వతి, బండి నాగరాజు, మల్లేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట్ కుంటలో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలి

నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంటలో ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలని ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ జీహెచ్ఎంసీ అధికారులకు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో జీహెచ్ఎంసీ సర్కిల్ -13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖతో ఎమ్మెల్యే సమావేశమై ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలని సూచించారు.

– మెహిదీపట్నం, నవంబర్2

అంధ విద్యార్థులకు పురస్కారాలు

రవీంద్రభారతి, నవంబర్ 2 : దేవ్‌నార్ ఫౌండేషన్ ఫర్ బ్లైండ్ అండ్ యూత్ విజినరీ సెరిమణి 2024 పౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, అంధ విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరణ కార్యక్రమం శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ, సివిల్స్ కోచింగ్ నిర్వాహకురాలు బాలాలత, డాక్టర్ చిక్కా హరిశ్‌కుమార్, డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి , సాయిబాబగౌడ్ విచ్చేసి ప్రతిభ కనబరిచిన అంధ విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కండ్లులేవని అధైర్యపడవద్దని, సమాజంలో అంధ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడా రంగాలలో రాణించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని రంగాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. దేవ్‌నార్ స్కూల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంశీ ఉన్నారు.

అంధ విద్యార్థులతో మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ, సివిల్స్ కోచింగ్ నిర్వాహకురాలు బాలాలత తదితరులు

వాంబే కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

అంబర్‌పేట, నవంబర్ 2 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ వాంబే కాలనీ చెంచు బస్తీలో కొన్ని రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె శనివారం ఆ బస్తీలో పర్యటించారు. వాటర్ వర్క్స్ డ్రైనేజీ సిబ్బందిని పిలిపించి మ్యాన్‌హోళ్ల నుంచి పూడికను తీయించి డ్రైనేజీ సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్, సంజీవ్ చౌదరి, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం డివిజన్ లోని బాపునగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు.

– గోల్నాక, నవంబర్ 2

సన్మానం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం కార్వాన్ నియోజకవర్గం ఎ-బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

– మెహిదీపట్నం

పాటాటో మర్చంట్స్ అసోసియేషన్ కార్యవర్గం

జింజర్, గార్లిక్, పొటాటో మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అబిడ్స్, నవంబర్ 2 : జింజర్, గార్లిక్, పొటాటో మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. శనివారం తారక్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అప్జల్‌గంజ్ ఎస్ఐ జగదీశ్, బీజేవైఎం సెంట్రల్ జిల్లా సెక్రటరీ దేవర వంశీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఎం. నరేందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా సురేశ్‌జార్జ్, కోశాధికారిగా డి. శశికాంత్, ఉపాధ్యక్షుడుగా డి. అనంతరం కలీం, డి. శివకుమార్, సంయుక్త కార్యదర్శిగా డి.గోపాల్‌యాదవ్, గౌరవ సలహాదారులుగా క్యాతం రాధాకృష్ణ, ప్రవీణ్ ఓరా, సి.పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా సైదావలి, బి.మల్లేశ్, ఏ శేషాద్రిగౌడ్, ఇర్షాద్, రితేశ్‌జా, సచిన్ (లాలా), జేమ్స్, మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సన్మానం

దీపావళిని పురస్కరించుకొని శనివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ రిథేశ్ జాగిర్దార్, స్వామి కమలేశ్ మహారాజ్, అవినాష్ బండారి, కేశవరెడ్డి, ముఖేశ్ కటారియా, రామ్ సింగ్ ఛౌహాన్, దేశరత్న గోయల్, రోశన్ లునావత్, శ్యామ్ అగ్రవాల్, ప్రకాశ్ బండారి కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

– సుల్తాన్‌బజార్

ఆణిముత్యాలు అనువాద గ్రంథం ఆవిష్కరణ

రాష్ట్ర నిత్య వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఆణిముత్యాలు అనువాద గ్రంథము ఆవిష్కరణ సభ జరిగింది. ఓయు తెలుగు శాఖ అధ్యక్షుడు సాగి కమలాకరశర్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలుగు వర్సిటీ వీసీ నిత్యానందరావు పాల్గొన్ని గ్రంథాన్ని ఆవిష్కరించగా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారికి నిర్వాహకులు అంకితం చేశారు. సాహితీవేత్తలు డాక్టర్ పెరుంబూదూరు శ్రీరంగాచార్య, చిలుకమఱ్ఱి లక్ష్మీనాథాచార్య, సముద్రాల శఠకోపాచార్య పాల్గొన్నారు. – తెలుగు యూనివర్సిటీ

డాక్టర్‌లక్ష్మి ప్రవళికకు జేడీఎన్ అవార్డు

సుల్తాన్‌బజార్, నవంబర్ 2 : తెలంగాణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ అప్రిసియేషన్ అవార్డ్ ఫర్ జూనియర్ డాక్టర్స్ నెట్ వర్క్(జేడీఎన్)2023-24 అవార్డును పాథాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీప్రవళిక అందుకున్నారు. కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, ఎమినెంట్ ఫిజిషీయన్ (యూఎస్ఏ), ఏఏపీఐ అధ్యక్షుడు డాక్టర్ కత్తుల సతీశ్ డాక్టర్ లక్ష్మీ ప్రవళికకు అవార్డును ప్రదానం చేసి అభినందించారు.

గోల్కొండలో గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): గోల్కొండ, మొహల్లా గంజ్‌కు చెందిన మహ్మద్ అఫ్తాబ్ ఆలం, గుండు కల్యాణ్ స్థానికంగా గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు నిందితుల ఇంటిపై దాడిచేసి గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి వద్ద నుంచి 1.1కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 2: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(45)శనివారం బుద్వేల్-ఫలక్‌నూమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతోఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలి.

తుంగభద్ర రైల్లో గొంగలు

కాచిగూడ, నవంబర్ 2: తుంగభద్ర రైల్లో ప్రయాణికురాలి ఆభరణాలను దొంగలు లాక్కొని పారిపోయారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మల్కాజిగిరికి చెందిన బొడ్ల లక్ష్మి తుంగభద్ర రైల్లో వస్తుండగా సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్‌లో రైలు స్లో కావడంతో డోర్ దగ్గర ఉన్న లక్ష్మి మెడలో ఉన్న 24 గ్రాముల బంగారు ఆభరణాలను శుక్రవారం రాత్రి దొంగలు లాక్కొని పారిపోయారు. శనివారం ఆమె కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 2: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. ఉప్పుగూడకు చెందిన పి. లక్ష్మణ్ కూలీ. గత నెల 21వ తేదీన ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు నిమ్స్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీ.. మహిళకు గాయాలు

కాచిగూడ, నవంబర్ 2: మహిళను ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ వివరాల ప్రకారం.. శ్రీరామ్‌నగర్‌కు చెందిన కవిత(40)శనివారం బర్కత్‌పురలోని క్రౌన్ కేఫ్ సమీపంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్రవాహనం ఢీకొనడంతో కవిత నడుము విరిగిందని పోలీసులు పేర్కొన్నారు. బాధితురాలి కొడుకు అశోక్ ఫిర్యాదు మేరకు ద్విచక్రవాహన దారుడిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.